# ‘జూబ్లీహిల్స్ ప్రజలు చూపిన విశ్వాసం మా పార్టీకి మరింత బలం చేకూర్చింది’



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: జూబ్లీహిల్స్ నియోజకవర్గం, షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని బూత్ నంబర్లు 53, 54, 55, 56 & 57లో ఆవుల రాజిరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్-చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ “జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు చూపిన ప్రేమ, విశ్వాసం మా పార్టీకి మరింత బలం చేకూర్చింది. పారదర్శక పాలన, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగడానికి ఈ ఫలితాలు ప్రజల ఆశీస్సులే. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఓటరు, బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను” అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పట్ల ప్రజలు చూపుతున్న విశ్వాసం ఇటువంటి విజయాలతో మరింత బలపడుతుందని తెలిపారు.

© 2025 Bharath Samachar